ఎస్సీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మార్పీఎస్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

భువనగిరి అర్బన్, అక్టోబర్ 26 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఈ నెల 29న నల్లగొండలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తామని ప్రకటించారని, ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని అన్నారు. పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్‌రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ధర్మయుద్ధ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఇటుకల దేవేందర్, సందల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, శంకర్, శివశంకర్, జంగయ్య, భిక్షపతి, నరేశ్, పాల్గొన్నారు.

వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 26 : ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తీసుకొచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఈ నెల 29న నల్లగొండలో నిర్వహించనున్న మాదిగల దర్మయుద్ధ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు లింగస్వామి, గట్టు రాములు, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు, విజయ్, నవీన్, సాయి, భిక్షపతి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

రాజాపేట, అక్టోబర్ 26 : మండల కేంద్రానికి చెందిన జడల శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శేఖర్ స్నేహితులు ఆయన కుమారుడు లోకేశ్ పేరున లక్ష రూపాయలను బ్యాంకులో డిపాజిట్ చేసి బాండు పేపర్‌ను శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఠాకూర్ వినయ్ పాల్ సింగ్, కరాటే బాలు, కొత్తకొండ భాస్కర్, బొద్దుల చంద్రమౌళి ఉన్నారు.

విద్యార్థుల ప్రగతి ప్రదాత ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయుడు రాజారామ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్

మోటకొండూర్, అక్టోబర్ 26 : విద్యార్థుల ప్రగతి ప్రదాత ఉపాధ్యాయుడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని వర్టూరులో శనివారం ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుడు రాజారామ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయిలోకి తీసుకుపోవడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, భూమండ్ల సత్యనారాయణ, ముత్తయ్య, వెంకటేశ్, పాండురంగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే మా సిద్ధాంతం

షేర్ ద విజన్ సేవా సంస్థ చైర్మన్ నారాయణ

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26 : పేదలకు, విద్యార్థులు, వృద్ధులకు తమ శక్తి మేర సేవ చేయడమే షేర్ ద విజన్ సేవా సంస్థ సిద్ధాంతమని సంస్థ చైర్మన్ పొదిలి నారాయణ అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో యాదాద్రి సేవాశ్రమంలోని అనాథలకు ఎడాదికి సరిపడా నిత్యావసర సరుకులు, ఫ్యాన్లు, గ్రైండర్లు, రూ.2లక్షల విలువైన వస్తువులను ఆశ్రమం నిర్వాహకుడు వర్కల చంద్రశేఖర్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, హనుమంతు, యాదిరెడ్డి, స్వామి, రమేశ్ పాల్గొన్నారు.

మత విశ్వాసాలకు ప్రాధాన్యతనివ్వాలి

చార్మినార్, అక్టోబర్ 26 : పాతనగరంలో ప్రవేశించనున్న మెట్రో మార్గంలో మత విశ్వాసాలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ షియా మత పెద్దలు శనివారం హైదరాబాద్ మెట్రో అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా షియా కమిటీ పెద్దలు మాట్లాడుతూ దారులక్షిపా మీదుగా పాతనగరంలోకి ప్రవేశించే మెట్రోరైల్ అక్కడి సమీపంలోని అజా జహ్రా నిజాం హయాంలో నిర్మితమైన పురాతన అషూర్‌ఖానాతోపాటు ఇతర ప్రాంతాల్లోని 400 ఏళ్ల పురాతనమైన అషూర్‌ఖానాలు కొనసాగుతున్నాయని మెట్రో ఎండీ, డైరెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మత విశ్వాసాలకు ప్రాధాన్యతనిస్తూ మెట్రో మార్గాన్ని ఫైనల్ చేయాలని సూచించారు. మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి రెండు రోజుల్లో క్షేత్ర పర్యటన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ హైదర్ అలీ జాఫ్రీ, అఫూరజా లతోపాటు మెట్రో జనరల్ మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్

- రేవంత్‌కు బుద్ధి చెప్పడం ఖాయం
- ఆరు గ్యారంటీల ఆచూకీ లేదు
- హైడ్రాతో ఇండ్లు నేలమట్టం
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- మహేశ్వరంలో కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్26: ప్రజా పాలన అని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తులం బంగారం కూడా ఇవ్వాలని లబ్ధిదారులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నదానికి, మంత్రులు చెబుతున్న మాటలకు పొంతన లేదన్నారు. రైతు రుణమాఫీ పైతలో మాట చెబుతున్నారన్నారు. రూ. 45వేల కోట్లు రైతులకు ఇస్తామని చివరకు పది వేల కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. 420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఎన్ని నెరవేర్చారని ఆమె ప్రశ్నించారు. రైతు బంధు పదిహేను వేలు ఇస్తామని ఉన్నవి బంద్ చేశారన్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలన్నారు. వృద్ధులకు నాలుగు వేల పింఛన్ ఇస్తామని అసలు పింఛన్‌కు ఎసరు తెస్తున్నారన్నారు.

కేసీఆర్ అడగకుండానే అన్ని ఇచ్చారు...

మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అడగ కుండానే అన్ని ఇచ్చారని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కేసీఆర్ పాలన అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేదని ఏ గ్రామానికి పోయిన రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లు మిగులు తున్నాయన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఎంతో మంది పేదల ఇండ్లను కూల్చి వారిని నిరాశ్రయులను చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదిహేను రోజులకోసారి పోలీసులకు 4 రోజులు సెలవు ఇచ్చే వారన్నారు. ఇప్పుడు 40 రోజులకు ఒక్కసారి కూడా సెలవు ఇవ్వక పోతే ఆ కుటుంబాలు ఏమైపోవాలన్నారు. చంటి పిల్లలతో వచ్చి నిరసన తెలియజేయడానికి వస్తే పోలీసులతో కొట్టిస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో శైలజా రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం: మేయర్

సిటీబ్యూరో, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ): బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఈ వివాహాలు బాలికల జీవితాలపై దుష్ప్రభావాలు చూపుతాయని జీహెచ్ ఎంసీ మేయర్ జీవీ లక్ష్మి అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అమ్మాయిల జీవితాలు నాశనమవడమే కాకుండా సమాజంపై ఆ ప్రభావం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహం చేసుకున్న వారే కాకుండా, అలాంటి వివాహాలకు మద్దతు తెలిపిన వారు, పాల్గొన్నవారు శిక్షార్హులవుతారన్నారు. ఈ వివాహాలను అడ్డుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేయర్ తెలిపారు.

మత రాజకీయాలకు వేదికగా పార్లమెంట్!

- ఎంఐఎం, బీజేపీల మత తత్వానికి సామాన్యులు బలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

ఖైరతాబాద్, అక్టోబర్ 26: దేశానికి దిక్సూచిగా ఉండాల్సిన పార్లమెంట్‌ను మత రాజకీయాలకు వేదికగా మారుస్తున్నారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మన్, సామాజిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, వందేండ్ల క్రితం ఈ దేశంలో మత రాజకీయాలు ప్రజలను ప్రభావితం చేస్తాయని స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ తన వ్యాసాల్లో పేర్కొన్నారని, సరిగ్గా ఇప్పుడు అదే జరుగుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదే ధోరణి అవలంబిస్తుందని, ప్రజల మధ్య విభజన తీసుకువస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటోందన్నారు. నాడు రాజ్యాంగాన్ని బలపరుస్తూ చట్టాలు చేస్తే ప్రస్తుతం రాజ్యాన్ని మార్చే కుట్ర జరుగుతోందన్నారు. హైదరాబాద్ నగరంలో మత ఘర్షణల వల్ల ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, మరోసారి ఈ మతోన్మాద వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం జరుగుతుందని, ఇలాంటి వాటిని ఎదుర్కొనేందుకు వామపక్ష పార్టీలు ముందుకు రావాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ మాట్లాడుతూ, ఎంఐఎం, బీజేపీలు కలిసి మత రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ పార్లమెంట్‌లో పోగొట్టుకున్న సీట్లను దక్షిణ భారతదేశంలో తన రాజకీయాల ద్వారా పెంచుకోవాలని చూస్తుందని ఆరోపించారు. మత రాజకీయాల వల్ల అభివృద్ధి కుంటుపడుతున్నదని, ప్రజల జీవన విధానాలు దెబ్బ తింటాయన్నారు. ఇలాంటి వాటిపై ప్రజలను మేల్కొలిపే బాధ్యత పౌర సమాజంపై ఉందన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి కుమార్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, అంజయ్య నాయక్, స్టాలిన్, ఉమర్ ఖాన్ పాల్గొన్నారు.

పింఛన్‌దారులను ముంచిన కాంగ్రెస్

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

రవీంద్రభారతి,అక్టోబర్ 26: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 44లక్షల 47వేల మంది పెన్షన్ లబ్ధిదారులను నట్టేట ముంచిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు ఓట్లు వేసి గెలిపించారని అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా పెన్షన్‌దారుల డబ్బులు పక్కదారిపట్టించారన్నారు. నవంబర్ 1వ నుంచి 16వరకు చేయూత పింఛన్‌దారుల మహాసభలు ఏర్పాటు చేస్తామన్నారు. నవంబర్ 17 నుంచి 23 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట రిలే నిరాహారదీక్షలు చేస్తామని, 26న ఇందిరాపార్క్ వద్ద లక్షమందితో పెన్షన్‌దారులతో మహాగర్జన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అందే రాంబాబు, సుజాత సూర్యవంశీ, ఎమ్మార్పీఎస్ నేత గోవింద్ నరేశ్‌మాదిగ, జంగయ్య, పంతంగి మంగమ్మ, నరేందర్, బిచ్చు నాయక్, చిట్టిరాజు, వినయ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల మహాధర్నాను విజయవంతం చేయండి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు

మేడ్చల్, అక్టోబరు 26: ఆటో డ్రైవర్ల మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆటో డ్రైవర్లను కోరారు. వచ్చే నెల 5వ తేదీన ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నా వాల్‌పోస్టర్‌ను మేడ్చల్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టిన రేవంత్ సర్కార్ ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బ తీసిందన్నారు. కుటుంబాలను పోషించలేక ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల 5న నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్ల తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ పట్టణ అధ్యక్షుడు పరమేశ్, నాయకులు వినోద్, రాజుగౌడ్, ఎల్లయ్య, మిరుదొడ్డి శ్రీనివాస్, శంకర్, నర్సింహ, కుమార్, కృష్ణ, సుధాకర్, ఆంజనేయులు, సుక్క యాదయ్య, బాబు, శ్యాం, తిరుమల్, హరిబాబు, శ్రీను, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే సహించం

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

హిమాయత్‌నగర్, అక్టోబర్ 26: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలు రిజర్వేషన్లతో పొందే విద్య, ఉద్యోగాలకు గొడ్డలి పెట్టుగా మారిన జీవో నం. 29ను రద్దు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అడ్డదారిలో ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టుతో చేయించిందని, ఈ అంశంపై పలు రాజకీయ పార్టీలలో ఉన్న మాల ప్రజాప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా మాలలు ఐక్యతతో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. మాలల ఐక్యత కోసం అహర్నిశలుగా కృషి చేస్తున్న తమను నేడు(ఆదివారం) నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే మాల ఆత్మీయ సమ్మేళనానికి నిర్వాహకులు ఆహ్వానించకపోవడం శోచనీయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలను బహుజనులు పొందకుండా జీవోల పేరుతో కాల రాయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అగ్రవర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉన్న జీవో నం.29 రద్దు చేసేంతవరకు బహుజనులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు నేతలు సుధాకర్, యాదయ్య, జానీ పాల్గొన్నారు.

పీపీలతో నెలవారీ సమీక్షలు చేయండి

సిటీబ్యూరో, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): నేరారోపణలో కన్విక్షన్ రేటును పెంచేందుకు జోనల్ డీసీపీలు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు(పీపీ), అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు(ఏపీపీ)తో నెలవారి సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనరేట్‌లో నిర్వహించిన 'సైబరాబాద్ పోలీస్ రివార్డ్ మేళా-2023-24 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సీపీ మాట్లాడుతూ క్రిమినల్ కేసుల్లో తప్పు చేసిన నిందితులను దోషులుగా నిర్ధారించడం, పోక్సో, హత్య, ఎన్‌డీపీఎస్, దోపిడీ, చైన్‌స్నాచింగ్ తదితర కేసుల్లో దోషులకు శిక్షా రేటును మరింత పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. పలు నేరాల్లో కన్విక్షన్ రేట్ పెరగడంలో కృషి చేసిన ప్రత్యేక ప్రతిభ కనబర్చిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు(పీపీలు), అదనపు పీపీలు, విచారణాధికారులు, ఎస్‌హెచ్‌ఒలు, లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు(సీడీవోలు), కోర్లు అధికారులు, కానిస్టేబుళ్లను గుర్తించి వారికి రివార్డులతో ఘనంగా సన్మానించారు. ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ శోభా రాణి మాట్లాడుతూ ఈ రివార్డు మేళా అనేది పోలీసు, కోర్టు సిబ్బందిని ప్రోత్సహించడంతో పాటు నేర నిర్ధారణ రేటును కూడా పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డెవిస్‌తో కలిసి సీపీ మహంతి కేసులు కన్విక్షన్ కావడంలో కీలక పాత్ర పోషించిన పలువురు పోలీసు అధికారులు, కోర్టు అధికారులు, సిబ్బందికి రివార్డులు అందచేయడంతో పాటు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ రాములు, క్రైమ్ డీసీపీ నర్సింహ, మాదాపూర్ డీసీపీ డా.వినీత్, మేడ్చ్ డీసీపీ కోటి రెడ్డి, శంషాబాద్ డీసీపీ రాజేశ్, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఈఓడబ్ల్యూ డీసీపీ ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన, సైబర్‌క్రైమ్స్ డీసీపీ బాలాదేవి, ఎస్బీ డీసీపీ సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆ.. వృత్తిలోని వారిని వేధించొద్దు

సదస్సులో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్

హైకోర్టు జస్టిస్ సుజయ్

బంజారాహిల్స్,అక్టోబర్ 26: విధిలేని పరిస్థితుల్లో వేశ్య వృత్తిలోకి తోయబడి పొట్ట కూటికోసం సెక్స్ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి రాజ్యాంగపరంగా సమాన హక్కులు ఉన్నాయని, వారిని వేధింపులకు గురిచేయడం సరికాదని హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవా సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జూబ్లీహిల్స్‌లోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో 'సెక్స్ వర్కర్ల హక్కులు-స్వచ్ఛంద సంస్థలకు చట్టాలపై అవగాహన' పేరుతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సుజయ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 14,19,21లు దేశంలోని ప్రతి పౌరుడికి జీవించే హక్కు, గౌరవం పొందే హక్కు కల్పిస్తాయన్నారు. ఇవే హక్కులు అనివార్య పరిస్థితుల్లో సమాజం నుంచి దూరంగా తోసివేయబడి వేశ్యవృత్తిలో ఉన్న వారికి కూడా వర్తిస్తాయని 1964లోనే జస్టిస్ రామస్వామి తీర్పులో పేర్కొన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, సాథి సంస్థ ప్రతినిధులు మనీశ్ ముదలియార్, మహేందర్, రామకృష్ణన్, సుధా ఝా, ట్రాన్స్‌జెండర్ రచన, న్యాయ సాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి పాల్గొన్నారు.

కండర క్షీణిత బాధితులకు నిత్యావసరాల పంపిణీ

నిత్యావసరాలు అందిస్తున్న దాతలు

చౌటుప్పల్, అక్టోబర్ 26 : పట్టణంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో 50మంది కండర క్షీణిత బాధితులకు ఒక్కొక్కరికి రూ.2వేల విలువైన నిత్యావసరాలను శనివారం పంపిణీ చేశారు. సివియర్ డిజబిలిటీ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నాటి అనిల్, స్వప్న దంపతులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వారిని భవిష్యత్తులో మరింత ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, సభ్యుడు తండ మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మానాయికుంట నుంచి ఇసుకను తీసుకెళ్లేందుకే మూసీ ప్రక్షాళన సభ : బీఆర్ఎస్

మోత్కూరు, అక్టోబర్ 25 : మానాయికుంట నుంచి ఇసుకను తీసుకెళ్లడం కోసమే మూసీ పునరుజ్జీవ సభను ఎమ్మెల్యే మందుల సామేల్ పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మూసీ పరీవాహక ప్రాంతంలోని మానాయికుంట వద్ద మూసీ కలుషితం ఏమైనా ఉందా.. లేక అక్రమ కట్టడాలేమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక హైడ్రా, మూసీ పునరుజ్జీవమంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మానాయికుంటలో నిర్వహిస్తున్న సభ వెనుక కుట్ర దాగి ఉన్నదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేకుంటే సామేల్ ఎక్కడ ఉండేవారో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎస్ఐ

వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న ఎస్ఐ మల్లయ్య

రామన్నపేట, అక్టోబర్ 26 : ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ జీవితాలను పణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సంరక్షణకు కంకణబద్ధులు కావాలని ఎస్ఐ మల్లయ్య అన్నారు. మండలంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక రుగ్మతలు తిష్టవేసి యువత, మహిళలు, విద్యార్థులను చెడుదారి పట్టించి వారి భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్నాయన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మాదిగలను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి'

మోటకొండూర్, అక్టోబర్ 26 : ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి గోసంగి పరమేశ్ అన్నారు. మండలంలోని చందేపల్లిలో శనివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 29న నల్లగొండలో జరుగనున్న మాదిగల ధర్మ యుద్ధ సదస్సుకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల గణేవ్, పానుగంటి లక్ష్మీనరసయ